ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 31.05.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మధ్యప్రదేశ్ లో పర్యటిస్తూ పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు.

2. దేశ వ్యూహాత్మక స్వావలంబనకు, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు రక్షణ రంగంలో ఆత్మనిర్భరత కీలకమని రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు.

3. మిస్ వరల్డ్ తుది పోటీ ఈ సాయంత్రం హైదరాబాద్ లో జరుగనుంది.

4. రానున్న రెండు, మూడు రోజుల్లో తూర్పు, పశ్చిమ, మధ్య, ఈశాన్య భారతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## DAY. PM-MP VISIT (EARLY STORY)

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మధ్యప్రదేశ్ లో పర్యటిస్తు న్నారు. భోపాల్ లో లోక్ మాతా దేవీ అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా జంబూరీ మైదాన్ లో ఏర్పాటైన మహిళా సాధికారత సమ్మేళనంలో పాల్గొంటున్నారు. ప్రధానమంత్రి ఓపెన్ టాప్ వాహనంలో ప్రజల మధ్య వేదికను చేరుకున్నారు. తొలుత సాంస్కృతిక శాఖ లోకమాతా దేవీ అహల్యా, సుపరిపాలన, మహిళా సాధికారతపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. భోపాల్ రాజభోజ్ విమానాశ్రయంలో శాసనసభ స్పీకర్ నరేంద్రసింగ్ తోమర్ ప్రధానమంత్రికి స్వాగతం

పలికారు. సభా వేదిక వద్ద గవర్నర్ మంగూభాయ్ పటేల్, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రధానమంత్రిని స్వాగతించారు.

## NSD
### ALL PARTY DELEGATION

ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం నియమించిన ఏడు పార్లమెంటరీ ప్రతినిధుల బృందాలు విదేశాల్లో అధికారికంగా ఉన్నతస్థాయి సమావేశాలు జరుపుతున్నాయి. కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు శశిథరూర్ నేతృత్వంలోని అఖిలపక్ష బృందం ఈరోజు కొలంబియాలో ఆ దేశ విదేశీ వ్యవహారాల ఉప మంత్రి రోజా యొలాండ విలా విస్సెన్సియో, ఆసియా - పసిఫిక్ వ్యవహారాలకు సంబంధించిన ఆమె సీనియర్ సహచరులతో ఈ బృందం సమావేశం అయింది. పాకిస్తాన్ కు హార్దిక సంతాపాన్ని తెలియజేయడం పట్ల కొలంబియాకు అసంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా, ఇటీవలి ఘటనల గురించి భారత వైఖరిని ఈ సందర్భంగా కొలంబియా నేతలకు తెలియజేసినట్లు శశిథరూర్ సామాజిక మాధ్యమంలో తెలిపారు.

**సౌండ్ బైట్ ... శశిథరూర్**

డిఎంకే ఎంపి కణిమొళి నేతృత్వంలోని అఖిలపక్ష బృందం లాట్వియాలో నేషనల్ లైబ్రరీ ప్రాంగణంలో ఉన్న మహాత్మాగాంధి విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించింది. ఆరుగురు సభ్యులున్న ఈ బృందం లాట్వియా విదేశీ, వ్యవహారాల మంత్రి, రాయబారితో చర్చలు జరిపింది. బిజెపి ఎంపి బైజయంత్ పాండా, ఎన్సీపి ఎస్ సి పి ఎంపి సుప్రియా సూలే నేతృత్వంలోని ప్రతినిధి బృందాలు నిన్న అల్జీరియా, ఇథియోపియా చేరుకున్నారు.

NSD
### NCBC-PREZ REPORTS

జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ 2022-23, 2023-24 సంవత్సరాలకు గాను తమ వార్షిక నివేదికలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. చైర్‌పర్సన్ హన్స్ రాజ్

గంగారామ్, జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యుడు భువన్ భూషణ్ కమల్ ఈ నివేదికలను రాష్ట్రపతి ముర్ముకు అందజేశారు.

**NSD**

## NO TOBACCO DAY

ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ పొగాకు వ్యతిరేకం దినం పాటిస్తున్నారు . పొగాకు వాడకానికి ముగింపు పలకాలన్న లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) దీనిని ప్రవేశపెట్టింది. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను నివారించేందుకు, దీనిపై అవగాహన కలిగించేందుకు మొదటి సారిగా 1987లో పొగాకు వ్యతిరేక దినం పాటించారు . ప్రపంచవ్యాప్తంగా 1.3 బిలియన్ మంది పొగాకును వినియోగిస్తున్నట్లు, పొగాకు ఉత్పత్తి , వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండవ స్థానంలో ఉన్నట్లు డబ్ల్యూహెచ్ఓ నివేదికలో పేర్కొంది.

**NSD**

## BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**CUSTOM DUTY**

పామ్, సోయాబీన్, పొద్దుతిరుగుడు ముడి నూనె కస్టమ్స్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 10 శాతం తగ్గించింది. వంటనూనెల చిల్లర ధరలు తగ్గించేందుకు, దేశీయ పని వారికి లబ్ది చేకూర్చేందుకు ఈ చర్య తీసుకుంది. ఈ మేరకు ఆర్థిక శాఖ నిన్న ఆదేశాలు జారీ చేస్తూ తగ్గింపు తక్షణం అమలు జరపాలని కోరింది. ఈ మూడు నూనెలపై లోగడ 20 శాతం తగ్గింపును ఇచ్చారు.

NSD

**DEFENCE EXPORTS**

దేశ వ్యూహాత్మక స్వావలంభనను పరిరక్షించేందుకు, వికసిత్ భారత్ విశాల లక్ష్యాలు సాధించేందుకు రక్షణ రంగంలో ఆత్మనిర్భరత కీలకమని ఆ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. కొత్త ఢిల్లీలో జరిగిన రక్షణ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ... 2015 సంవత్సరంలో రక్షణ దిగుమతుల్లో అగ్ర భాగాన ఉన్న మన దేశం, ఇప్పుడు అత్యధిక ఎగుమతిదారుల్లో 25వ స్థానంలో ఉన్నదని తెలిపారు. సుమారు వంద భారతీయ కంపెనీలు ఈనాడు క్షిపణులు, రాకెట్ లాంఛర్లు, సిములేటర్లు, ఆర్మోర్డ్ వాహనాలు, డోర్నియర్ విమానాలు, వివిధ రకాలైన నౌకలు, గస్తీ నౌకలు, మొదలైన రక్షణ ఉత్పత్తులను దాదాపు 100 దేశాలకు ఎగుమతి చేస్తున్నాయని రక్షణశాఖ కార్యదర్శి తెలిపారు.

**NSD**

## US PRESIDENT

అమెరికా ఉక్కు పరిశ్రమను రక్షించుకునేందుకు ఉక్కు దిగుమతులపై పన్నును రెట్టింపు చేస్తామని ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. పిట్స్ బర్గ్ లో పెన్సిల్వేనియా ఉక్కు పరిశ్రమ కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... పిట్స్ బర్గ్ గర్వించే విధంగా అమెరికా పటిష్టమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని, చైనా నుంచి దిగుమతులను అరికట్టాలని ట్రంప్ అన్నారు.

**NSD**

## MISS WORLD:

మిస్ వరల్డ్ తుది పోటీ ఈ సాయంత్రం హైదరాబాద్ లోని HICC లో జరుగనుంది. నెల రోజుల పాటు జరిగిన వివిధ పోటీలు , సామాజిక కార్యకలాపాలు, స్ఫూర్తిదాయక సవాళ్ళ అనంతరం, బాలీవుడ్ తారల ఆకర్షణీయ ప్రదర్శనల మధ్య 108 మంది వివిధ దేశాల ప్రతినిధులు పోటీ పడతారు. 2017 మిస్ వరల్డ్ మానుషీ చిల్లర్ తో పాటూ పలువురు బాలీవుడ్ నటులు ఈ సందర్భంగా ప్రదర్శనలు చేస్తారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు , సామాజిక సేవకుడు సోనూ సూద్ మిస్ వరల్డ్ హుమానిటేరియన్ పురస్కారాన్ని అందుకోనున్నారు. సోనూ సూద్ తో పాటూ , వివిధ రంగాలకు చెందిన పెట్టుబడిదారులు , ప్రముఖులు మరికొందరూ న్యాయ

నిర్ణేతలుగా వ్యవహరిస్తారు. మొదట ప్రతి కాంటినెంట్ విభాగం నుంచి పది మంది చొప్పున సెమీ ఫైనలిస్టులను ఎంపిక చేస్తారు. వీరిలో కొందరు ఇప్పటికే సెమీఫైనల్స్ లో స్థానం సంపాదించగా, మరి కొందరిని న్యాయ నిర్ణేతలు ఎంపిక చేస్తారు. ఆ తర్వాత ప్రతి విభాగం నుంచీ 5 గురిని , ఆ తర్వాత ఇద్దరినీ చొప్పున ఎంపిక చేస్తారు. ఫైనల్స్ లో ప్రతి కాంటినెంట్ నుంచి ఒక్కొక్కరు చొప్పున నలుగురు తుది ప్రశ్నకు మెరుగైన సమాధానం ఇచ్చి కిరీటం కైవసం చేసుకుంటారు.

**----MSL**

## IMD WEATHER

రానున్న రెండు, మూడు రోజుల్లో తూర్పు, పశ్చిమ, మధ్య, ఈశాన్య భారతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సబ్ హిమాలయన్, వెస్ట్ బెంగాల్, సిక్కిం, అస్సాం, మేఘాలయా, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురల్లో సోమవారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురియవచ్చునని ఐఎండి వివరించింది. కర్ణాటక, కేరళ, మాహే, కొంకణ్, గోవాల్లో రేపటి వరకు భారీ వర్షాలు పడవచ్చునని తెలిపింది. విదర్భ, చత్తీస్ గడ్, గ్యాంజెటిక్ వెస్ట్ వెంగాల్, జార్కండ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్, బీహార్ లలో ఈరోజు, రేపు తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షం కురవవచ్చునని ఐఎండి పేర్కొంది.

## NSD

**FRENCH OPEN TENNIS**

ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ లో మన రోహన్ బోపన్న చెక్ సహచరుడు ఆడమ్ పవులాసెక్ మూడో రౌండ్లోకి ప్రవేశించారు. పురుషుల డబుల్స్ రెండవ రౌండ్ లో వీరు ఫ్యాబిన్ రెబోల్, సాడియో డోంబియా లను ఓడించారు. మొదటి సెట్ లో 6-7 తో ఇబ్బంది పడినా తదుపరి రెండు సెట్లలో 7-6, 6-2 స్కోరుతో విజయం సాధించారు. బోపన్న జంట రెండవ సీడ్ యూకేకు చెందిన హెన్రీ ప్యాటెన్, ఫిన్లాండ్ కు చెందిన హెర్రీ హేలియోవార జంటతో రేపు తదుపరి మ్యాచ్ ఆడతారు.

**NSD**

ఎండ్

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**VISHNU :: LAXMI DP-I 31.05.2025**

**DAY. PM-MP VISIT (EARLY STORY)**

Prime Minister Narendra Modi is attending the Women Empowerment Maha Sammelan organized on the 300th birth anniversary of Lokmata Devi Ahilya Bai at Jamboori Maidan in Bhopal, Madhya Pradesh. The Prime Minister arrived among the public in an open vehicle. Earlier, the Prime Minister visited the exhibition on good governance, women empowerment and culture of Lokmata Devi Ahilya Bai organized by the Culture Department. Mr. Modi was warmly welcomed on reaching Bhopal. MP Assembly Speaker Narendra Singh Tomar welcomed the Prime Minister at Raja Bhoj Airport in Bhopal. At the same time, Governor Mangu Bhai Patel and Chief Minister Mohan Yadav welcomed Mr. Modi at the venue.

**<>Sanjeev Sharma/Bhopal/MAIL/1158 HRS**

**SHUKLA MP-I 31.05.2025**

**ALL PARTY DELEGATION**

As a demonstration of India's steadfast dedication to eradicating terrorism, the seven multiparty parliamentary delegations are engaged in high-level discussions during their official visits abroad. The all-party delegation led by Congress MP Shashi Tharoor which is currently on a visit to Colombia today, met Vice Minister of Foreign Affairs of Colombia, Rosa Yolanda Villavicencio, and her senior colleagues dealing with the Asia-Pacific.

In a social media post Mr. Tharoor said that he expressed India’s view of recent events and voiced disappointment at Colombia’s statement conveying heartfelt condolences to Pakistan.

He added that the Colombian Ministers assured him that the statement had been withdrawn and India's position was now properly understood and strongly supported.

Congress MP Shashi Tharoor said that India values very much the connection with BRICS of which India is a founding member. He added that India is also very attached to the growth of the Global South - the countries of the developing world.

**SB- SHASHI THAROOR**

**https://x.com/ANI/status/1928628649005293570**

Another all-party delegation led by DMK MP Kanimozhi which is currently on a visit to Latvia paid tribute to Mahatma Gandhi at his bust installed in the National Library in Riga yesterday. The group of 6 met State Secretary of the Republic of Latvia, Ministry of Foreign Affairs, and the ambassador of special tasks of the Secretariat of the Candidate of Latvia to the UN Security Council, as well as being the Permanent Representative of Latvia to the UN. Another, all-party delegation led by BJP MP Baijayant Panda and NCP-SCP MP Supriya Sule has reached Algeria and Ethiopia, respectively, yesterday.

**<><>RAHISUDDIEN/0731**

**VISHNU DP-I 31.05.2025**

**DEFENCE EXPORTS**

Defence Secretary Rajesh Kumar Singh said that atma-nirbharta in defence is critical not only for preserving the strategic autonomy of the country, but also for achieving the broader goal of Viksit Bharat. Speaking at the defence conclave in New Delhi, Mr. Singh said that India has transitioned from being the top importer in 2015 to become one of the top 25 exporters today. He highlighted that over 100 Indian companies are now exporting defence products including missiles, rocket launchers, simulators, armoured vehicles, the Dornier aircraft, different types of ships, and offshore patrol vessels to over hundred countries today. Mr Singh noted, defence ministry has slashed timelines for some of the processes in the procurement cycle. He also urged private industries to focus on Research and Development and invest in capital equipment, machinery and engineering strength.

**<><><> SAKLEN/1006**

**SHUKLA MP-I 31.05.2025**

**NCBC-PREZ REPORTS**

The National Commission for Backward Classes has presented its annual reports for year 2022-23 and 2023-24 to President Droupadi Murmu. Chairperson Hansraj Gangaram and member of National Commission for Backward Classes Bhuvan Bhushan Kamal handed over the reports to President Murmu.

**CB/PRIYA/0413**

**SHUKLA MP-I 31.05.2025**
**DEPUTY PM NZ-VISIT**

New Zealand's Deputy Prime Minister and Foreign Minister Winston Peters has reiterated his unequivocal condemnation of the recent terrorist attack in Pahalgam and expressed New Zealand’s solidarity with the people of India. Mr Peters who paid an visit to the country held bilateral discussions with External Affairs Minister Dr. S. Jaishankar. The discussions covered the entire gamut of bilateral relations including trade and economy, defense and security, traditional medicine, sports, education and people to people ties. The two sides also exchanged views on regional and global issues of mutual interest. They also affirmed their shared commitment to a free, open, secure, and prosperous Indo-Pacific. In a statement, Ministry of External Affairs said that India and New Zealand share warm and friendly ties, underpinned by shared democratic values and growing cooperation across various sectors.

**SHUKLA MP-I 31.05.2025**
**NO TOBACCO DAY**

World No Tobacco Day is being observed today to raise awareness against the dangers of using tobacco. The day is a global initiative by the World Health Organization (WHO) to end the use of tobacco. A report:

**[VC-PRIYA IN GNR MAIL/AMAN IN HINDI]**

***According to WHO, an estimated 1.3 billion people consume tobacco worldwide, which is one of the leading causes of preventable death. India is also the second largest consumer and producer of tobacco. According to the Global Youth Tobacco Survey 2019, 8.5 percent of school students in the age group of 13 to 15 consume tobacco in different forms across the country. World No Tobacco Day was first observed in the year 1987 with an aim to draw global attention to the tobacco epidemic and the preventable death and disease it causes. The theme for this year is 'Bright products. Dark intentions. Unmasking the Appeal, which focuses on highlighting the hidden dangers of tobacco products that come in appealing flavors and packaging.Priya Mondal, Akashvani News, Delhi.***

**CB/PRIYA/0345**

**SHUKLA MP-I 31.05.2025**

**MISS WORLD FINALE**

The Miss World 2025 Pageant finale will take place at Hyderabad International Convention Centre (HICC) in Hyderabad this evening. A month-long events relating to Telangana culture and heritage, and a series of competitions will conclude the grand finale. A total of 108 contestants representing various countries around the globe have taken part in the competition. The grand finale is scheduled to have dazzling performances, inspiring stories, and a fierce competition for the coveted Miss World crown. Live performances by Bollywood stars will be an attraction at the finale. Actor Sonu Sood will be honoured with the Miss World Humanitarian Award. He will also serve on the panel of judges, which includes other philanthropists.

A total 10 semi-finalists will be selected from quarterfinals in which 40 contestants will be competing. The jury will narrow down 5 people from each of four continent groups and then top two will be selected. These finalists will face a final question before the new Miss World is crowned by the outgoing queen, Krystyna Pyszková of the Czech Republic.

**CB/MS LAKSHMI/JIGYASA/0356**

**SHUKLA MP-II 31.05.2025**

**IPL CRICKET**

In IPL cricket, Mumbai Indians secured their spot in Qualifier 2 by defeating Gujarat Titans by 20 runs in Eliminator clash at the Maharaja Yadavindra Singh International Cricket Stadium in Chandigarh last night. Opting to bat first, Mumbai Indians posted a daunting total of 228 for 5 in their stipulated 20 overs. In Reply, Chasing 229, Gujarat Titans managed 208 for 6, falling 20 runs short of the target. With this victory, the Mumbai Indians advance to Qualifier 2, keeping their hopes alive for a record-extending seventh IPL title. The Gujarat Titans, on the other hand, bow out of the tournament after a spirited performance.

**CB/MAYUR/NET/0421**

**SHUKLA MP-I**

**STEEL IMPORTS**

US President Donald Trump has announced that he will double the tariff on steel imports from 25 percent to 50 percent to protect American industry. Speaking to Pennsylvania steelworkers in Pittsburgh, Trump said America’s future should be built with the strength and the pride of Pittsburgh, and not

shoddy steel from Shanghai.

**31.05.2025 IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over East, West, Central and Northeast regions of the country during the next 2-3 days. IMD said that heavy to very heavy rainfall is very likely over Sub-Himalayan West Bengal, Sikkim, Assam, Meghalaya, Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram and Tripura till Monday. Same rainfall has been estimated for
Karnataka, Kerala, Mahe, Konkan and Goa till tomorrow.

IMD also predicted light to moderate rainfall with thunderstorms over Vidarbha, Chhattisgarh, Gangetic West Bengal, Jharkhand, Odisha, Madhya Pradesh, Bihar till tomorrow. The weather agency advised fishermen not to venture over south Arabian Sea and southern parts of central Arabian Sea till tomorrow, and over southeast Arabian Sea, Lakshadweep, Maldives, Comorin areas from tomorrow to Wednesday.

IMD forecast fall in maximum temperatures about 2-3°Celsius over Northwest parts of the country during next 24 hours, and gradual rise by 3-5°Celsius in maximum temperatures over East India during next 4 days. Meanwhile, IMD predicted rainfall with thunderstorm in National capital and its adjourning area today with Minimum temperature 28°Celsius and Maximum temperature 37°Celsius.

**RAHISUDDIEN/0705**

**VISHNU DP-II 31.05.2025**

**FRENCH OPEN TENNIS**

In Tennis, India's Rohan Bopanna and his Czech partner Adam Pavlásek have advanced to the third round of the prestigious French Open, also known as Roland Garros. The Indian-Czech duo defeated home favourites Fabien Reboul and Sadio Doumbia in the second round of the Men’s Doubles. After narrowly losing the first set 6-7, Bopanna and Pavlásek made a strong comeback to win the next two sets 7-6, 6-2. They will next face the second seeds, Henry Patten of the United Kingdom and Harri Heliövaara of Finland, tomorrow.

**<><><> NET/1154 HRS**